విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి నమూనా పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నర్సీపట్నం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.బాబ్జి అధ్యక్షతన ఎంఈఓ తలుపులు గారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు గారు, స్థానిక ప్రధానోపాధ్యాయురాలు మాధవి గారు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ గారి చేతుల మీదుగా బహు మతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ తలుపులు గారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు గారు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి గారు మాట్లా డుతూ ఏఐఎస్ఎఫ్ అనే ఒక విద్యార్థి సంఘం విద్యార్థుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థులలో ఉన్నటువంటి పరీక్ష భయాన్ని పోగొట్టే పరీక్షలను నిర్వహించడం ఎంతో మంచిదని ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు మనో ధైర్యాన్ని పెంపొందించుకొని రాబోయే పరీక్షలను సమర్థ వంతంగా రాసి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఇటువంటి పరీక్షలను నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ సభ్యులకు ప్రత్యేకమైనటు వంటి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణీంద్ర కుమార్ గారు మాట్లాడుతూ ఈ నమూనా పరీక్ష విద్యార్థులు రాయబోయే పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని దీని ద్వారా విద్యార్థులలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారికి రాబోయే రోజుల్లో చదువుకోడానికి ఎటువంటి అవసరం ఉన్న ఏఐఎస్ఎఫ్ సంప్రదిస్తే వారికి సాధ్యనంత వరకు సహాయ సహకారాలు అంది స్తామని, ఈ పరీక్షలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా సమితి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠ శాల సీనియర్ ఉపాధ్యాయులు బాబురావు గారు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అరుణ్, సాయి, మనిధర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు

జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించి తగిన న్యాయం చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎన్ఏ) అధ్యక్షుడు పి. సత్యనారాయణ హెచ్చరించారు. నగరం లోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్టు సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. జర్న లిస్టులకు నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, పెన్షన్లు ఇవ్వాలి,దాడుల నుండి రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలు కిందట రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఐదేళ్ల కిందట స్థలాలు ఇస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టో హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది కాబట్టి ఆ వంకతో దాటవేస్తే ఒప్పు కోమని, ఎన్నికల కమిషన్ నుండి ప్రత్యేక అనుమతి తీసుకునైనా స్థలాలు ఇవ్వాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి, పార్టీలకు ఎంతో సేవలందిస్తున్న జర్నలిస్టులపై నిర్లక్ష్యం తగదన్నారు. ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలం కార్మికులుగా ఉన్న జర్నలిస్టులకు కార్మిక చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వాటిని అమలు చేయక పోవడం తగదన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె చంద్రమోహన్ మాట్లాడుతూ నిరంతరం ఒత్తిడితో విధులు నిర్వహి స్తున్న జర్నలిస్టుల ఆరోగ్య రక్షణకు ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తన రావు మాట్లాడుతూ సమాచార రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న స్థానిక పత్రికలకు సహకారం అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు పి.ఈశ్వరచౌదరి, బి.జార్జి, నందకుమార్, భారత్ బచావో జిల్లా కార్యదర్శి పొన్నాడ శ్రీనివాస్, స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్, సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ పి. జే. సుధాకర్, విశాలాంధ్ర బ్యూరో పి.రామకృష్ణ, సత్యం, ఎం.శ్రీనివాసరావు, ఎస్. సన్యాసి రావు, కిషోర్, కె.కె.రెడ్డి, భగవాన్, ఎల్.ఎన్.ఎ ప్రతి నిధులు మెట్ట కృష్ణారావు, రాజేంద్రప్రసాద్, దొండా రమేష్, ఎం శ్రీహరి, పృధ్వీ రాజు,వై. బాలకృష్ణ, రాజీవ్ గాంధీ పాల్గొన్నారు.

పాయకరావుపేట వైసీపీ అభ్యర్థిగా కంబాల జోగులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : రానున్న ఎన్నికలకు సంబంధించి పాయక రావుపేట వైసీపీ టిక్కెట్టు విజయనగరం జిల్లా, రాజాం ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు దక్కించుకున్నారు. ఈమేరకు పార్టీ అధిష్టానం ప్రకటించిన జాబితాలో పాయకరావుపేట నుండి కంబాల జోగులు టిక్కెట్టు దక్కించుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న గొల్ల బాబూరావు రాజ్యసభకు ఎంపిక కావడంతో ఆయన స్థానంలో కంబాల జోగులును పార్టీ సమన్వయకర్తగా నియమించారు. అయితే సమన్వయకర్తగా ఉన్న కంబాల జోగులుకు టిక్కెట్టు ఇస్తారా, వేరొకరి ఇస్తారా అనే సందేహాలకు ఫుల్‌స్టాప్ పడింది. కంబాల జోగులుది పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం మంగలాపురం స్వగ్రామం. బిఎ,బిఎల్ వరకు చదువుకున్న కంబాల జోగులు లాయర్ వృత్తిని ఎంచుకున్నారు. 2004లో రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీ తరుపున పాలకొండలో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో జరిగిన ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరుపున రాజాం నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2014, 2019లలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ తరుపున రాజాం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కంబాల జోగులుకు టిక్కెట్టు కేటాయించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పదో తరగతి పరీక్షలకి 12, 051 మంది విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలకు అల్లూరి సీతారామరాజు జిల్లా లో 12,051 మంది విద్యార్థులు హాజరు కాను న్నట్టు కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. కలెక్టరేట్ వీసీ హాలులో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి. 2024 పరీక్షలకు జిల్లా నుంచి 10,986 మంది రెగ్యులర్ వారు కాగా, 1,065 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులు 10,986 మంది హాజరు అవుతున్నారని, అందులో 5,066 మంది బాలురు, 5,920 బాలికలు హాజరవుతున్నారని వివరించారు. ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 65 పరీక్షా కేంద్రాలను గుర్తించామని వాటిలో 16 'ఎ' కేటగిరీ కేంద్రాలు, 38 'బి' కేటగిరీ కేంద్రాలు, 11 'సి'కేటగిరీ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. స్టోరేజీ కోసం 22 పోలీస్ స్టేషన్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. 10 రూట్‌లు ఏర్పాటు చేశామని, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని వెల్లడించారు. 65 పరీక్షా కేంద్రాలకు 65 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 65 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లును నియమించామని వివరించారు. ప్రతీ కేంద్రంలోనూ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ 2024 పరీక్షలు

ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ, 2024 పరీక్ష షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 27వ తేదీ వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 05.30 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 03వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో ఓపెన్ స్కూల్స్ నుండి పదో తరగతి 1,792 మంది, ఇంటర్ 2,189 మంది కలిపి 3,981 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

గుండె పోటుతో సిఆర్పి బాబురావు మృతి

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని మంజగూడ గ్రామానికి చెందిన సిఆర్పి బిసోయ్ బాబురావు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. అరకులోయ మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో సిఆర్పిగా ఆయన విధులు నిర్వహి స్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి గుండె నొప్పి రావడంతో కుటుంబీకులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆరోగ్యంగా ఉంటూ పడుకున్న సమయంలో అర్ధరాత్రి ఆ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది కుటుంబ యజమానిగా ఉంటూ హఠాన్మ రాణంతో మృతి చెందడంతో రోడ్డున పడ్డామని వారి కుటుంబీకులు బోరున విలపించారు. ఈ విషయం తెలుసుకున్న అరకులోయ మండల విద్యాశాఖ అధికారులు తాంగుల మోహన్ రావు-1, పి భారతిరత్నం-2, ఉపాధ్యాయుల సంఘ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు ఆ గ్రామానికి చేరుకొని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఎన్నికల కట్టుదిట్టంపై సమీక్ష

విశాలాంధ్ర - అనంతగిరి : సార్వత్రిక ఎన్నికలు సంఘం ఆదేశల మెరకు మండల పరిషత్ కార్యాలయం లో శనివారం మండల ఎన్నికల అధికారులు సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ఎన్నికల రిటర్నింగ్ అధి కారులు, ఎంపీపీ నీలవేణి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అన్ని రాజకీయ పార్టీల మండల నాయకులు హాజరయ్యారు. ఎన్నికల మోటరిగ్ అధికారులు ఇన్చార్జి ఎంపీడీవో, నగేష్ ఎస్ఐ, రాము తాహాసిల్దార్ నాగ జోతి లు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమ్మలు నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి ఒక్క పౌరుడు ఎన్నికల నియమ నిబంధనలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందని డబ్బు, మందు వంటి ప్రలోభాలకు పాల్పడవద్దని బయట ప్రయాణం చేసేటప్పుడు 50, వేలు రూపాయలు పైగా మించి డబ్బులు పట్టుకో రాదని అంతకు మించి డబ్బులు ఎవరైనా పట్టుకొని ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా రసీదు అవసరమని లేకుంటే కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా గ్రామాల్లో బహిరంగ సభలు పార్టీ జెండాలతో ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్వచించిన వారిపై చర్యలు తప్పవని అలాగే ఫ్లెక్సీలు గోడలపై రాతలు వెంటనే తొలగించాలని అయా సిబ్బందులకు ఆదేశించారు, పార్టీ నాయకులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎన్నికల రూట్ అధికారులు ఎంపీపీ శెట్టి నీలవేణి ఎంపిటిసిలు సర్పంచులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపై భక్తుల కిట కిట

విశాలాంధ్ర - సింహాచలం : సింహాద్రి కొలువు తీరి ఉన్న వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయం శనివారం భక్తజనంతో తడిసి ముద్దయింది. సింహాచలం పుణ్య క్షేత్రంలో భక్తుల రద్దీగా కనిపించింది. ఓం నమో నారాయణ , గోవిందా అంటూ భక్తులు పరవశించారు . భక్తులు గంగధార వద్ద స్నానాలు ఆచరించి భక్తి శ్రద్దలతోపెరుమాళ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సింహాచలం క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. మండే ఎండలను సైతం లేక్క చేయకుండా స్వామివారి దర్శనార్థనమై భక్తులు అధిక సంఖ్యలో రావటంతో స్వామివారి దర్శనంకొరకు గంటల సమయం పట్టింది. దాహం తీర్చుకోవడానికి మంచినీటి సౌకర్యం కల్పించడంలో దేవస్థానం వారు తగు చర్యలు తీసుకొనటం వలన భక్తులు ఆనందిచారు. ఎంతో దూర ప్రాంతలనుంచి స్వామివారి దర్శనార్థనమై వచ్చిన మాకు కనీస సౌకర్యలు కల్పించిన దేవస్థాన అధికారులకు ప్రత్యేక అభినందనలు భక్తులు తెలిపారు.

ఆడారిని అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ఈరోజు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ ను అధిష్టానం ప్రకటించిన సంద ర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు నివాసం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పిదప ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన గునిశెట్టి శ్రీనివాసరావు ను జీవీఎంసీ కోఆప్షన్ నెంబర్ బెహరా సన్మానించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ విశాఖపట్నం వి 201ఏ గవర్నర్ అడ్డగళ్ల వివి గుప్తా, మాజీ డిస్టిక్ గవర్నర్ మద్ది జగన్మోహన్, గోపాలపట్నం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాసరావు డిస్టిక్ ఆఫీసర్స్ వరిగెల పండు కందుల మధుబాబు, పూసర్ల బంగారు శెట్టి గరుడ కృష్ణ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బొర్రా శ్యామల రావు తదితరులు గులిశెట్టి శ్రీనివాసరావు గారిని ఘనంగా సన్మానించి సత్కరించారు.

మాజీ ఎమ్మెల్యే అనిత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - యస్.రాయవరం : పాయకరావుపేట నియోజక వర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం ఉదయం మండలంలో జంగులూరు, వెలంపాలెం, వేమగిరి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తమను గెలిపించాలని అభ్యర్థించారు. ఉమ్మడి ప్రభుత్వము ఏర్పాటు కావడం వల్ల ప్రజల అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో తోడ్పాటు ఇస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, సర్పంచ్ కృష్ణ కుమారి, టిడిపి సీనియర్ నాయకులు వజ్రపు శంకరరావు, గుర్రం రామకృష్ణ, పల్లెల బుజ్జి, పడమట సతీష్, పోతు రంగారావు, సోమిరెడ్డి రాజు, ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళా నాయకురాలు దుబాసి జ్యోతి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు అధికారుల జాగ్రత్తగా నిర్వహించాలి

పబ్లిక్ సెక్టార్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట : సాధారణ ఎన్నికలు 2024 కు సంబం ధించి కేంద్ర ప్రభుత్వ సంస్థల మానవ వనరుల వినియోగంపై వివిధ కేంద్ర సంస్థల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లి కార్జున శనివారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి వివిధ కేటగిరీలో అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనరాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల యొక్క అతిథి గృహాలను రాజకీయ నాయకులకు ,కార్యక్రమాలకు కేటాయించరాదని అన్నారు. ఈవీఎంల నిర్వహణ మొదలగు వాటికి సంబంధించి పిఓ, ఏపిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అన్ని అంశాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సెక్టోరల్ అధికారులు ఈవీఎంలు వివిధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి చిన్న అంశం కూడా వదిలిపెట్టకుండా ఎన్నికల ప్రవర్తన నియమాల్ని అనుసరించి అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమల్లోకి వస్తుందని దానిలో భాగంగా ప్రతి సంస్థ తమ కార్యాలయ ఆవరణలో రాజకీయ నాయ కులకు సంబంధించిన ఫోటోలు, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్స్ ఎటు వంటివి ఉన్న తక్షణమే తొలగించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యో గులు ఎవరు కూడా రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొనరాదని అన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - కె. కోటపాడు : ఈనెల 18 నుండి జరుగు పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం కే కోటపాడు జడ్పీహెచ్ఎస్ , అయ్యన్న ఇంగ్లీష్ మీడియం, ఏ కోడూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం మూడు సెంటర్లలో 572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అలాగే మరో 21 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 లోపు విద్యార్థులు పరీక్ష హాల్లోకి రావలసి ఉంటుందన్నారు. విద్యార్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేసామన్నారు. ఇందుకోసం హై స్కూల్ హెచ్ఎం లకు కు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కే.ప్రసాద్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్లో గార్డెన్ పార్క్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - విశాఖ : వైఎస్ఆర్ సెంట్రల్ పార్క్ లో ఎల్ఈడీ గ్లో గార్డెన్ పనులకు వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ సనపల చంద్రమౌళి శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 227.40 లక్షల వ్యయంతో నూతనంగా దేశంలోనే నాలుగోది, రాష్ట్రంలో రెండోది అయిన ఎల్ఈడీ గ్లో గార్డెన్ పనులను వీఎంఆర్డీఏ చేపట్టింది. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ సనపల చంద్ర మౌళి మాట్లాడుతూ గ్లో గార్డెన్ పార్క్ ఏర్పాటు విశాఖకే తలమానికమని అన్నారు. ఇందులో ఏర్పాటు చేసే వివిధ పక్షుల, జంతువుల ఎల్ఈడీ కళాకృతులు చూపరులను అమితంగా ఆకట్టుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వరుదు కల్యాణి, కార్పొరేటర్ బిపిన్ జైన్, జాయింట్ కమీషనర్ వి. రవీంద్ర, కార్యదర్శి డి.కీర్తి, ఎస్ఈ బలరామరాజు, రేంజర్ శ్యామల, కార్యనిర్వాహక ఇంజినీర్ లు ఎస్ వి ఎస్ ఎన్ రాజు, బొట్టా శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

75వ వార్డు అంబరాన్ని అంటిన టీడీపీ సంబరాల

విశాలాంధ్ర - పెదగంట్యాడ : మిత్ర పక్షాలు జనసేన - బీజేపీ పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాజువాక నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస రావు గారిని ప్రకటించడంతో నియోజక వర్గం మొత్తం ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. అందులో భాగముగా 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యములో ఈ రోజు సాయంత్రం 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, పల్లా శ్రీనివాస రావు గారి అభిమానులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, శ్రీముసిరి శ్రీనివాస రావు ములకలపల్లి పెంటయ్య గంట్యాడ పోలయ్య, అండి బోయిన రాము నాయుడు రాజు, బొంగు రాజు మొల్లి రమణపులి శ్రీరామ రెడ్డి మొల్లి రమణ (అక్తర్) సీరపు వెంకట రావు, బస అప్పల రెడ్డి, నీలాపు అప్పల రెడ్డి సింహాద్రి మొల్లి అప్పారావు,మొల్లి సోము నాయుడు మిగతా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర - భీమిలి : ఆంధ్రులకు ప్రాంత, భాషా ప్రయుక్త రాష్ట్రం ఉండాలని నిర్విరామంగా ఆమరణ నిరాహర దీక్ష చేసి తెలుగు వారి గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు.పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా భీమిలి శాఖ ఆదర్శ హిందీ ప్రేమిమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇరువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గంటా నూక రాజు మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సత్యం, అహింసా, హరిజనోద్దరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. 1901 మార్చి 16 వ తేదీన మద్రాస్ ప్రెసిడెన్సీ లో జన్మించారని అన్నారు. తల్లి మహాలక్ష్మమ్మ దగ్గర అల్లారుముద్దుగా పెరిగిన అమరజీవి తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలని ఆలోచన చేసి 28 రోజులు నిర్విరామంగా ఆమరణ దీక్ష చేసి తెలుగు వారి కోసం, తెలుగు రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారని గంటా నూకరాజు అన్నారు. కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ముందు మద్రాస్ కేంద్రంగా తెలుగు వారందరూ జీవించేవారని అన్నారు. మద్రాస్ తమిళనాడులో ఉండటం వలన తెలుగు వారు ఎన్నో అవమానాలు భరించవలసి వచ్చిందని అన్నారు. అందుకోసం ఎంతోమంది నిపుణులతో చర్చించిన అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి పొట్టి శ్రీరాములు సిద్ధపడ్డారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన పట్టాసి ఫౌండేషన్

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని రవ్వలగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో స్థానిక పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శనివారం పరీక్షకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్ష సామాగ్రి అయిన పరీక్షా అట్టలు, స్కేలు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్‌లను పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి చలపతిరావు, పట్టాసి పొక్కి నారాయణ, పట్టాసి జగ్జీవన్ రావ్ లు కలిసి విద్యార్థులకు పరీక్షలు ఏ విధంగా భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో రాయాలో వివరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు హెచ్ బి. కెందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పరీక్ష సామాగ్రిని అందజేస్తున్నటువంటి పట్టాసి ఫౌండేషన్ సేవలను కొనియాడారు, విద్యార్థులు అందరూ భయం లేకుండా పరీక్షలను రాయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె రామారావు, ఏలియా, సింహాచలం, భాస్కర్ రెడ్డి నాగం నాయుడు రాజు ప్రభాకర్ పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఏయూ అంబేద్కర్ ఛైర్ కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ ఆధ్వర్యంలో వివిధ పరిశోధన రంగంలో చేస్తున్న కృషి అభినందనీయమని. కేంద్ర న్యాయ, సాధికారత శాఖ అధికారులు ప్రశంసించారు. ఈ మేరకు ఢిల్లీలో భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ సమీక్షా సమావేశానికి ఆ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య యం. జేమ్స్ స్టీఫెన్ హాజరయ్యారు. ఆంధ్రా యూనివర్సిటీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ గా తమ కేంద్రంలో పరిశోధన కార్యకలాపాలు, ఫలితాల వార్షిక నివేదికను సమర్పించారు. డిజిటల్ సాధికారత ద్వారా గ్రామీణ, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడమే తన లక్ష్యమని చెప్పారు. 2023-24 సంవత్సరానికి గాను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ ఆంధ్ర యూనివర్సిటీ 07 అంతర్జాతీయ పేటెంట్లు, 13 భారతీయ పేటెంట్లు, మొత్తం 20 పేటెంట్లను పొందిందని చెప్పారు. మెషిన్ లెర్నింగ్ మరియు కృత్రిమ మేధస్సు పద్ధతులను అభివృద్ధి చేయడంలో ఉద్దానం, శ్రీకాకుళంలో ప్రబలంగా ఉన్న కానిక్ కిడ్నీ వ్యాధి (సి కె డి)ని గుర్తించడం బయోమెడికల్ చిత్రాల పునర్నిర్మాణం కోసం. సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించి సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ అంతర్జాతీయ ఖ్యాతి ఉన్న జర్నల్స్ ఛైర్ ద్వారా 06 పరిశోధనా పేపర్లను ప్రచురించిందని కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయ, సాధికారత శాఖ కార్యదర్శి సౌరబ్ గార్గ్, అదనపు కార్యదర్శి అమిత్ కుమార్ ఘోష్, ఇతర అధికారులు సహా దేశంలోని మొత్తం 24 మంది డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

వైసీపీలో సిట్టింగ్‌లకే ఛాన్స్..

అభ్యర్థులను ప్రకటించిన ఆ పార్టీ అధినేత జగన్



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్రవ్యాప్తంగా 175 స్థానాలకు వైసీపీ అధినేత వైయస్ జగన్ శనివారం అభ్యర్థులను ప్రకటించారు. అందులో భాగంగా విశాఖ జిల్లాలో ఉన్న 7 శాసనసభ స్థానాలకు ఊహించిన వారికే అవకాశం దక్కాయి. భీమిలి నియోజకవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు కె అవకాశం దక్కింది. గాజువాక నుండి ఇటీవల ప్రకటించిన మంత్రి అమర్ కు అవకాశం కల్పించారు. పెందుర్తి నుండి కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నపురెడ్డి ఆదిప్ రాజుకే మళ్లీ అవకాశం దక్కింది. ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని మారుస్తారన్న ప్రచారం జరిగినప్పటికీ ఎలాంటి మార్పు జరగకుండా సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ఇచ్చారు. ఇక విశాఖ తూర్పు నుండి ఎంవివి సత్యనారాయణకు, పశ్చిమ నుండి విశాఖ డైరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కు, దక్షిణ నియోజకవర్గం నుండి కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కే చోటు దక్కింది. ఉత్తర నియోజకవర్గం లో గత ఎన్నికల్లో ఓటమి పాలైన మళ్లీ కేకే రాజుకే అక్కడ టిక్కెట్ లభించింది. శనివారం ఎన్నికల నగరాన మోగిన నేపథ్యంలో అటు వైసీపీలో కూడా టికెట్లు ప్రకటన జరగడంతో ఇక ప్రచార పర్వానికి సన్నద్ధం కానున్నారు. అయితే ఈ నియోజకవర్గాల్లో అనేకమంది ఆశావాహులు టికెట్ల కోసం ఆశించినప్పటికీ వారికి నిరాశ ఎదురయింది.

సుకవాసి పద్మావతికి పలువురు ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర - మల్కాపురం : స్థానిక మల్కాపురం నగరాల వీధిలో గల పద్మావతి (94) అకాల మరణం చెందడంతో శనివారం కుటుంబ సభ్యులు పెద్ద కర్మ మల్కాపురం మారిడిమాంబ కల్యాణ మండపం నువ్వు నిర్వహించగా వైసీపీ యమ్.యల్.ఏ, అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, పివి గణబాబు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank
బ్రాంచ్ - విశాఖపట్నం
ఇమెయిల్ఐడి – BR0163@SIB.CO.IN

బ్యాంకులో తనఖాపెట్టిన బంగారు ఆభరణాల వేలం

బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కిందపేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున తాకట్టులో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రికోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ కొరకు తేదీ :27-03-2024 ఉ॥11:00 గం.నుండి మ॥01:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

క్ర. సం.	బంగారు రుణ ఖాతా నం.	పేరు	తనాఖా పెట్టిన తేదీ	తనఖా బంగారం బరువు (మొత్తం బరువు గ్రాముల్లో)	బంగారు రుణం మొత్తం
1	0163653000024954	మైలపిల్లి దానయ్య	14-07-2023	11.60	37,200/-

మరింత సమాచారం కొరకు దయచేసి ఆక్షన్‌టైగర్ ను 6359575981/9023724780 పై సంప్రదించగలరు.
సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు

హాజరుకానున్న 31,379 మంది విద్యార్థులు

జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. ఎస్.ఎస్.సి. 2024 పరీక్షలకు విశాఖపట్నం జిల్లా నుంచి 31,379 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారిలో 28,367 మంది రెగ్యులర్ వారు కాగా, 3,012 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 14,972 మంది బాలురు, 13,395 మంది బాలికలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్ వీసీ హాలులో శనివారం మధ్యాహ్నం స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్.జె.డి., డీఈవోలతో కలిసి జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్, ఇతర ఏర్పాట్ల గురించి వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం 138 పరీక్షా కేంద్రాలను గుర్తించామన్నారు. ప్రతీ కేంద్రంలోనూ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, తాగునీటి సదుపాయం కూడా కల్పించామని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారం, సహాయం లేదా సమాచారం కోసం ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. 9248818959, 7780453490లను సంప్రదించవచ్చని సూచించారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరికీ హాల్ టికెట్ ఆధారంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాదని, అనుమతించరాదని స్పష్టం చేశారు. ఏ లీక్‌లను నిరోధించడానికి, అక్రమాలను ట్రాక్ చేయడానికి పరీక్ష ప్రశ్న పత్రాలపై ప్రత్యేకమైన క్యూఆర్ ఉంటుందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ 2024 పరీక్షలు

ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ, 2024 పరీక్ష షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 27వ తేదీ వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 05.30 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 03వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పదో తరగతి, ఇంటర్ కలిపి 2,201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామని, ఇతర ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర - చీడికాడ : ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వం లక్ష్యమని ఎంపీపీ కూరచా జయమ్మ నారాయణమూర్తి అన్నారు మండలంలోని అప్పలరాజుపురం ఖండివరం యల్ యస్ పురం గ్రామాలలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రభుత్వము అందించిన ఇంటింటికి కుళాయిలను శనివారం ఉదయం ప్రారంభించారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా కుళాయి లను ప్రతి ఇంటికి అందిస్తున్నామన్నారు వీటిద్వారా ఎండాకాలంలో త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చుక్క అప్పల నాయుడు శిరంరెడ్డి లక్ష్మి శిరంరెడ్డి సూర్యనారాయణ సుంకర శ్రీనివాసరావు షేక్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

గెడ్డ వాగు కబ్జాకు భారీ స్కెచ్

- తెర వెనుక ప్రభుత్వ పెద్దలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం లంకెలపాలెంలో గెడ్డవాగు కబ్జాకు గురవుతోంది. ప్రభుత్వ పెద్దల అండదండలతో గెడ్డ వాగును కబ్జా చేసేందుకు ఓ ముఠా రంగంలోకి దిగింది. మూడు రోజులుగా గెడ్డను పూడ్చే కార్యక్రమం సాగుతున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. లంకెలపాలెం రెవెన్యూ గ్రామం హైవే రోడ్డున ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 141,142 లలో గెడ్డ వాగు ఉంది. వర్షం కురిసినప్పుడు చుట్టు పక్కల గల కొండలు, ఎగువ ప్రాంతం నుంచి నీరు ఈ గెడ్డ వాగు ద్వారానే దిగువకు వెళ్తుంది. అయితే ఈ గెడ్డ వాగు అవతల వైపు కొందరు రియల్ వ్యాపారులకు భూములున్నాయి. ఆ భూములకు జాతీయ రహదారికి మధ్యలో ఈ గెడ్డ వాగు ఉంది. రియల్ వ్యాపారుల భూములకు రహదారి మార్గం లేకపోవడంతో ఈ గెడ్డ వాగుపై కన్నేశారు. దీంతో జాతీయ రహదారికి తమ భూములకు మధ్యనున్న గెడ్డ వాగును కబ్జా చేసేందుకు రంగంలోకి దిగారు. మూడు రోజులుగా యంత్రాలతో చదును చేసి చక చకా గెడ్డ కప్పేందుకు సిద్ధమయ్యారు. పైగా స్థానికులు ప్రశ్నిస్తే తమకు ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్నాయని మీకు చెప్పాల్సిన పని లేదని అక్రమార్కులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారట. ఈ ఆక్రమణల వెనుక వైసీపీ నేతలు ఉన్నారంటున్నారు. అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నా అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడానికి అదే కారణమని స్థానికులు చెబుతున్నారు. కాగా అధనపు డీటీ గఫర్‌ను వివరణ కోరగా దీనిపై సమాచారం అందిం దన్నారు. గెడ్డవాగును పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఇరిగేషన్ ఏఈ రామ లక్ష్మణ్‌ను వివరణ కోరగా గెడ్డవాగులో పనులకు తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. దీనిపై ఇది వరకే సమాచారం అందడంతో తమ సిబ్బందిని పంపించామని తెలిపారు. త్వరలో గెడ్డ వాగులోని పైపులను తొలగించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

28 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో శనివారం బీటీ రోడ్డు నిర్మాణానికి పురుషోత్తపట్నం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుండి ఎర్రబోరు గ్రామం వరకు జడ్పీటీసీ నిధుల నుండి 28 లక్షల వ్యయంతో 1.5 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణానికిజడ్పిటిసి ఉబ్బా సుస్మిత శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్, తోట శశి కుమార్, అవులూరి సత్యనారాయణ, మాట్లాడుతూ, గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు గారు, గౌరవ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గార్ల చొరవతో, గౌరవ జడ్పిటిసి గ్రాంట్ ఉబ్బా సుస్మిత గారి నిధుల నుండి, మండల మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఈ బీటీ రోడ్డు ఆరు గ్రామాలకు ప్రధాన రహదారి కాబట్టి వారి చిరకాల కోరిక మేరకు ఆ రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు ఎంతగానో వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకా కామేశ్వరి, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచులు, గుండి సీతాలక్ష్మి, బుద్ధ ఆదినారాయణ, ఉపసర్పంచులు, తోట శశి కుమార్, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, ఎర్రగొల్ల నరసింహారావు,, కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, మాజీ ఎంపీపీ ఉబ్బాసత్యం, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకట్, అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, రాసాల నరసయ్య, ఎలక్ట్రిషన్ రాము, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలుగ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలు : ఆర్వో గీతాంజలి

విశాలాంధ్ర - నక్కపల్లి : దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూ లు విడుదల అమలు కావడంతో శనివారం మధ్యాహ్నం నుంచి పాయక రావుపేట నియోజకవర్గ ఎన్నికలలో కోడ్ అమలులోకి వచ్చిందని ఆర్వో కె.గీతాంజలి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పాయకరావుపేట నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, ఆ మేరకు ఇప్పటికే సెక్టోరియల్ అధికారులు, మండల స్థాయి అధికారులు, విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు, జోన్ ఆఫీసర్లతో పాటు మిగతా సచి వాలయ ఉద్యోగులతో ఎన్నికలు విధులుపై తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు వ్యవహరించాల్సిన పరిస్థితులను అహగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామాల్లో కోడ్ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, సభలు సమా వేశాలు ర్యాలీలపై దృష్టి పెట్టాలన్నారు. పాయకరావుపేట నియోజక వర్గంలో 272 పోలింగ్ స్టేషన్ ఉండగా, 172 ప్రాంతాలలో ఎన్నికలకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 248528 ఓటర్లు ఉండగా అందులో 122353 పురుషులు, 126173 మహిళలు, యితరులు 2 ఉన్నారని, దివ్యా ంగులు 4212 మంది ఓటర్లు ఉన్నారని వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంప్, టాయిలేట్, ఎలక్ట్రికల్, ఫర్నిచర్, త్రాగునీరు వంటికి కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రాజకీయా ఫ్లెక్సీలు, విగ్రహాలకు వాటిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ ప్రభుత్వ భవనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్, సూర్యనారాయణ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

50 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర - గంగవరం : రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజ మహేంద్రవరం వారిచే గంగవరం మండలం జడేరు గ్రామం లో వైద్య శిబిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానంద మహరాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో సుమారు 50మంది రోగులకు డాక్టర్ దాసరి ఉమా మహేశ్ వైద్య సేవలు అందించి అవసరమైన 22 మందికి రక్త పరీక్షలు, చేసినట్లు స్వామీజీ తెలిపారు, ప్రతి నెల మూడవ శనివారం జడెరు గ్రామం లో వైద్య శిబిరం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని స్వామీజీ కోరినారు, ఈ వైద్య శిబిరం లో డాక్టర్ దాసరి ఉమా మహేశ్ రక్త పోటు, మధు మేహం వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు.రామ కృష్ణ మిషన్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ

విశాలాంధ్ర - చింతూరు : పదో తరగతి పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18వ తేదీ నుండి పబ్లిక్ పరీక్షలు చింతూరు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలలో 548 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని మండల విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో రెగ్యులర్ 502 మంది (269 బాలురు 250 బాలికలు) విద్యా ర్థులు, ప్రైవేట్ విద్యార్థులు 46 మంది (బాలురు 16 బాలికలు 30) మోతుగూడెం పరీక్ష కేంద్రంలో40, చింతూరు లో 239 మొత్తం 548 (269 బాలురు 280 బాలికలు) మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఎజీహెచ్ఎస్ నరసింహపురం పరీక్ష కేంద్రంలో 269 పరీక్ష రాయ నున్నట్లు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థులకు అసౌకర్యం లేకుండా అంది పరీక్ష కేంద్రాల్లో దగ్గర సౌకర్యాలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఉదయం 9: 30 నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - మల్కాపురం : యువత మంచి అలవాట్లను ఏర్పరచుకొని, మత్తు పదా ర్థాలకు మాదక ద్రవ్యా లకు దూరంగా ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 మరియు యూనిట్ -2 ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ మరియు బర్మా కాలనీలలో శనివారం నాడు ప్రత్యేక సేవా శిబిరాలను ఆమె ప్రారం భిస్తూ- యువత కోసం సమయం కేటాయించడం అంటే భవిష్య త్తుపై పెట్టుబడి పెట్టడమే అని అన్నారు. సమా వేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్య లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు వై.అనసూయా దేవి, ఎ.సంధ్యారాణి పాల్గొని మాట్లా డారు. అలాగే యూనిట్ -2 ఆధ్వర్యంలో బర్మా కాలనీలో నిర్వ హిస్తున్న సేవా శిబిరంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ ముఖ్య అతిథిగా మాటా డుతూ- ఇతరుల కోసం చేసే సేవ మనలో శక్తిని రెట్టింపు చేస్తుందని అన్నారు. ఈ శిబిరానికి ప్రోగ్రాం అధికారి కుమారి నదియా అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం జాతీయ సేవా పథకం కార్యక్రమాలపై చర్చ జరిగింది. వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు శిబిరాల్లోనూ కలిపి వంద మంది ఇంటర్మీడియట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : సార్వత్రి ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులోకొచ్చిందని పార్టీ నాయకులు ఎన్నికల నిభం దనను తప్పక పాటిం చాలని తహసీల్దార్ హైమావతి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల నిభందనలను తప్పక పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని చెప్పారు. ఎన్నికల నిభందనను పాటించి ప్రచారాలకు అనుమతులు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యకు బాధ్యులవుతారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెదేపా వైకాపా సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, భాజపా జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు 123 వ జయంతి

విశాలాంధ్ర - నర్సీపట్నం : శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు పొట్టి. శ్రీరాములు 123వ జయంతి కార్యక్రమంను గ్రంథాలయధికారిణి పి.దమయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నల్లంకి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జి.యుగంధర్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పొట్టి. శ్రీరాములు ఏవిధంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన ఆమరణ నిరాహార దీక్ష, హరిజనోద్ధారణ కోసం చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. మద్రాసు, ఆంధ్ర, తెలంగాణ కలిసి ఉండేవని, స్వాతంత్రం వచ్చిన తరువాత తెలుగు రాష్ట్రము ఏర్పడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్, యువకులు, విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో పలు అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ అయినా ఏ ఎల్ పురం లో నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్నాయుడు సూచనలు సలహాల సహకారంతో అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు మరియు సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు సర వేగంగా చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పటినుండో పెండింగ్లో ఉన్న అత్యవసరమైన సీసీ రోడ్లు కలవట్లు నిర్మాణాలు చేపడుతున్నామని అవసరమైన చోట మరమ్మత్తులు చేసుకుందామని ఆమె తెలిపారు గ్రామంలో రెండు సామాజిక భవనాలను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సర్వతో ఎంపీ నిధుల నుండి మంజూరు చేశారని అందులో ఒకటి పూర్తి చేయగా మరొక్క నిర్మాణ దశలో ఉందన్నారు అదేవిధంగా వెల్లస్ క్లినిక్ సెంటర్ నిర్మాణంలో ఉన్నాయని నాడు నేడు ద్వారా పాఠశాల కాలేజీ హాస్పిటల్స్ ఆధునికరించామని అని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు అదేవిధంగా కరోనా వచ్చి రెండున్నర సంవత్సరాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అత్త కొత్తలమైన ఈ విధంగా అభివృద్ధి చేస్తూ సంక్షేమం ఎక్కడ ఆపకుండా నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మరల పూర్వ పరిస్థితులు పునరావతం అయ్యి ప్రజలు ప్రభుత్వ కార్యాలయులు చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంటుందని ఆమె తెలిపారు కావున రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ కు అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చింతల బుల్లి ప్రసాద్ మామిడి కృష్ణ వైస్ సర్పంచు కొండల కొండ తల్లి వై ఎస్ ఆర్ సి పి నాయకులు కొండల పెదబాబులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మ్రోగిన ఎన్నికల నగరా.... ఏపీలో మార్చి 13న ఎన్నికలు

వామ్మో అంత దూరమా అంటూ అభ్యర్థుల గుండెల్లో దడ...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సాధారణ ఎన్నికలకు నగారా మోగింది. పార్లమెంట్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా 'మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్' అమల్లోకి వచ్చింది. పోటీ చేసే అభ్యర్థులు, పొలిటికల్ పార్టీలు ఎన్నికల సమయంలో ఈసీ మార్గదర్శకాలను పాటించాల్సి ఉంటుంది. అభ్యర్థులు, పార్టీల ప్రచారాన్ని నియంత్రించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ నియమ, నిబంధనల జాబితాని "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్" అంటారు. సహజంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలను నిర్వహించడమే ఎన్నికల కోడ్ ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం టార్గెట్‌గా ఎన్నికల సంఘం ఈ నిబంధనలు రూపొందిస్తుంది. ఎన్నికల్ షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి 'మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్'ను ఎన్నికల సంఘం అమలు చేస్తుంది. ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు కోడ్ అమల్లోనే ఉంటుంది.

2 నెలలు పాటు ఎన్నికల ఖర్చు పై అభ్యర్థుల్లో దడ..

ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగో దశలో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఈరోజు నుండి మే 13 తేదీ వరకు ఎన్నికల నిర్వహణ ప్రచారం కార్యకర్తల సమన్వయం కోసం భారీ స్థాయిలో అభ్యర్థులు ఖర్చు పెట్టేందుకు తలలు పట్టుకుంటున్నారు. బాబోయ్ ఇన్ని రోజులా అంటూ అభ్యర్థుల గుండెల్లో దడ మొదలైంది. దాదాపు రెండు నెలల పాటు ప్రచారం నిర్వహించడం కత్తి మీద సామే నని అభ్యర్థులు అంటున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రకటన జరగడంతో నియోజకవర్గంలో శనివారం నుండే ఎన్నికల ప్రచారాలు ప్రారంభమయ్యాయి. అన్ని రకాల సమీకరణలు, బలం, బలహీనతలపై చర్చలతోపాటు ఓటర్లను నిత్యం ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ఈ రెండు నెలల పాటు నానా తండాలు పడాల్సిందే.

మావోయిస్టులకు సహకరించొద్దు : ఎస్ఐ శివకుమార్

విశాలాంధ్ర - చింతూరు : మావోయిస్టులకు సహకరించొద్దని డొంకరాయి ఎస్ఐ శివకుమార్ ప్రజలను కోరారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా రంపచోడవరం ఓఎస్డీ కేవీ మహేశ్వర రెడ్డి, చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా చింతూరు సీఐ,గజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు డొంకరాయి, మంగంపాడు గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్ లను రంపచోడవరం నియోజకవర్గం 27 సెక్టార్ అధికారి బుజ్జి బాబు, 27 రూట్ అధికారి సత్యనారాయణ, 27 రూట్ పోలీస్ అధికారి డొంకరాయి ఎస్సై శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ్ సిబ్బంది కలిసి పరిశీలించారు. అనంతరం మంగంపాడు గ్రామంలో వచ్చే సాధారణ ఎన్నికలు సందర్భంగా అవగాహన సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా డొంకరాయి ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా గ్రామస్తులు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. మావోయిస్టులకు సంబంధాలు పెట్టుకున్నా, వారికి సహకరించినా ఎటువంటి ప్రయోజనం ఉండదని, మావోయిస్టులకు సహకరిస్తే గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉండిపోతాయి తెలిపారు. ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత గంజాయి, సారా, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటే యువత భవిష్యత్ బాగుంటుందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి, వారికి తగిన బహుమతులు అందిస్తామని తెలిపారు. అనంతరం మంగంపాడు యువతకు వాలీ బాల్ కిట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, కానిస్టేబుల్ పోశయ్య పాల్గొన్నారు.

కీర్తి శేషులు శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మూల కారణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధకుడు, మహానుభావుడు స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు గారి 72వ జయంతి వేడుకలను 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద గంట్యాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారి దంపతులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి మాట్లాడుతూ అలాంటి మహానుభావుల త్యాగాలు,జీవితాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని ప్రతి ఒక్కరూ తన కన్నవాళ్లకు, ఉన్న ఊరికి వీలైనంతలో ఎంతో కొంత సేవ చేయాలని అన్నారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మ త్యాగం గురించి వివరిస్తూ రానున్న ఎన్నికలలో ప్రజలందరూ ఆలోచించి మంచి ప్రభుత్వ ఏర్పాటుకు విజ్ఞతతో ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ములకలపల్లి పెంటయ్య, మొల్లి రమణ మొల్లి సోము నాయుడు, యెల్లంకీ రమణ మొల్లి అప్పారావు, కాకినాడ అప్పల రాజు దొమ్మేటి కనక రాజు, పులి శ్రీరామ రెడ్డి, బస అప్పల రెడ్డి దొమ్మేటి నాగరాజు, కర్రి సోమ రెడ్డి అప్పారావు, సుధమల్ల ప్రసాద్ పైడి రెడ్డి సోము నాయుడు, శ్రీముసిరి శ్రీనివాస రావు, అండి బోయిన రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు మండలం జనసేన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలం కేంద్రంలో మండల అధ్యక్షులు మడివి రాజు అధ్యక్షతన ఎర్రం పేటలో శనివారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, దేవి పట్నం మండల అధ్యక్షులు సారపు వెంకట రాయుడు, రంపచోడవరం మండలం ఉపాధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో చింతూరు మండలం కమిటీ ఏర్పాటు చేశారు. మండల ఉపాధ్యక్షులుగా తీగల రవి, చిలకంకన్నారావు, పెరుమల్ల శివ మండల ప్రధాన కార్యదర్శులుగా బేడే సతీష్ ఉయిక వెంకటేష్, కారం దుర్గారావు, మీడియం రమణమ్మ, మండల కార్యదర్శులుగా పయ్యాల నాగేశ్వర రావు, మీడియం సుధీర్, కలుముల రమణారావు, దోమల భగవత్ మండల వీరమహిళ విభాగం, తీగల కవితను, మండల సంయుక్త కార్యదర్శిలుగా పీసం రమేష్, సోడి వెంకయ్య,మడివి రవి వంజం. సుబ్బారావు, పొడియం నాగార్జున్, చిన్న శివ, పయ్యాలా ప్రవీణ్, కారం కిరణ్, మీడియం మహేష్, సరియం. రాజు, కట్టం రాజా, కొవ్వాసి వెంకటేష్, కుంజ. రమేష్, బోగ్గ. కన్నారావు, ఎడమ. పవన్, కొవ్వాసి. బాబురావు, ముచ్చిక. సంతోష్, సున్నం. సూరయ్య, మడివి గంగరాజు, మీడియం నాగేష్, కొవ్వాసి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

విశ్వేశ్వరరాజు విజయానికి కలిసి పనిచేద్దాం

జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు విజయానికి కలిసి పని చేద్దామని జెడ్పీటీసి పోతురాజు బాలయ్య అన్నారు. ఆ పంచాయితీలోని గొచ్చపల్లి గ్రామంలో శనివారం మేము సిద్ధం.. మా బూతు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ పి గుణ బాబుతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు కలసిపని చేయాలన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో మత్యరాస విశ్వేశ్వరరాజు గెలుపు కు అందరూ కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, బచ్చులి బొజ్జన్న, మండల వ్యవసాయ అధ్యక్షులు వంతల రాజారావు, సచివాలయ కన్వీనర్లు శ్రీనివాస్, గృహ సారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ నరేష్

విశాలాంధ్ర - నక్కపల్లి : సోమ వారం నుండి నక్కపల్లి మండలంలో నక్కపల్లి బాలురు, గురుకుల పాఠశాల, గురు స్కూల్, గొడిచర్ల, వేంపాడు హైస్కూలు కేంద్రంగా నిర్వహిస్తున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ తెలిపారు. మొత్తం మండలంలో 1426 మంది 5 సెంటర్లలో పరీక్షలు రాయనున్నారని ఆయన అన్నారు. ఈనెల 18 నుండి నెలాఖరు వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతీరోజూ ఉదయం గం 09-30 నుండి మధ్యాహ్నం 12-45 వరకు పరీక్షలు ఉంటాయని ఇన్విజిలేటర్లు పరీక్షా సమయానికి గంటముందు కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు వద్ద ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు ఉండరాదన్నారు. త్రాగునీరు, వైద్యం, విద్యుత్ సదుపాయాలు కల్పించామన్నారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ కుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.. పరీక్షాకేంద్రాలలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. శనివారం స్థానిక గురు పాఠశాలతో పాటు మరి కొన్ని కేంద్రాలను నరేష్ పరిశీలించారు.

నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థుల ప్రగతి : ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విద్యార్థులు విద్యతోపాటు తన నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటేనే వారించుకున్న ఆయా రంగాలలో ప్రగతి సాధ్యమవుతుందని ఏయూ విసి ఆచార్య పీవిజిడి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం జరిగిన గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకల లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరంగా మారుతున్న పరిణామాలు అర్థం చేసుకొని ముందుకు సాగాలన్నారు. సభ అధ్యక్షత వహించిన జీవీపీ అధ్యక్షులు ఆచార్య పిఎస్ రావు, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రజిని తమ కళాశాల ప్రగతి, పనితీరు అందిస్తున్న కోర్సులు, ప్లేస్మెంట్స్ గురించి వివరించారు. ఈ వేడుకల్లో 2021లో ఉత్తీర్ణులైన 263 మంది పీజీ విద్యార్థులు, 875 యుజి విద్యార్థులకు అదేవిధంగా 2022లో ఉత్తీర్ణులైన 305 మంది పీజీ విద్యార్థులకు, 901 మంది యూజీ విద్యార్థులకు మొత్తం 2344 మందికి ఏయూ అందించే డిగ్రీలను వీసీ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా టాపర్స్ గా నిలిచిన మొత్తం 18 మందికి బంగారు పతకాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్య పరిషత్ ఉపాధ్యక్షులు డి.వి.ఎస్. కామేశ్వరరావు, యాజమాన్య సభ్యులు డి దక్షిణామూర్తి, ఆచార్య ప్రగడ రాజగణపతి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె మురళి సోమేశ్వరరావు, వీఆర్వో శేషు పద్మ, డాక్టర్ జి లక్ష్మీనారాయణ సహా కళాశాలకు చెందిన పలువురు ఆచార్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాగునీటి చేతి బోర్లకు భూమి పూజ

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని రెండు గ్రామాలకు రాజ్యసభ సభ్యులు జి వి ఎల్ నరసింహారావు తన ఎంపీ నిధులతో మంజూరు చేసిన మూడు తాగునీటి బోర్లకు బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. కొవ్వాడ పంచాయతీ, పాతకోవాడ గ్రామ తమటపు వారి వీధిలో ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన తాగునీటి బోరుకు, అనంతవరం పంచాయతీ అనంతవరం గ్రామంలో పద్మశాలీల వీధిలో రచ్చబండ ప్రక్కన, ముస్లింల వీధిలో సిరపరపు వెంకటరావు ఇంటి వద్ద తాగునీటి బోర్లకు శనివారం భూమి పూజ చేశారు. ఒక్కొక్క బోరుకు ఎంపీ నిధుల నుంచి ఒక లక్ష 20 వేల రూపాయలు చొప్పున మూడు లక్షల అరవై వేల రూపాయలు మంజూరు చేసినట్టు ఉమ్మడి పార్టీల నాయకులు తెలిపారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఈ నెల 15 న ఉత్తర్వులు జారీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, విశాఖపట్టణం జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు పి వి ప్రసాద్ రావు పట్నాయక్, పద్మనాభం మండల బిజెపి అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, మండల బిజెపి కార్యదర్శులు మహంతి శ్రీనివాసరావు, పాలూరి కృష్ణారావు, మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షులు హంస మహేష్, మండల నాయకులు సిరపరపు వెంకటరావు, మండల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కసిరెడ్డి దామోదర్ రావు, మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ళ సత్యనారాయణ, మండల టిడిపి ఉపాధ్యక్షులు సిద్దనాది వెంకటరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కురిమిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పిన్నింటి సారథి, పంచాయతీ బిజెపి నాయకులు సిరికి మోహన్, పాసిల వెంకటరమణ పాల్గొన్నారు.

విశ్వేశ్వరా రాజు అభ్యర్థిత్వంపై రంపులు గ్రామస్తులు హర్షం

విశాలాంధ్ర - గూడెం కొత్త వీధి : పాడేరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విశ్వేశ్వర్ రాజును ప్రకటించిన సందర్భంగా మండ లం లోని రంపుల గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలు, గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పూజారి మంగ, నరేష్, పూజారి బాలరాజు బాపిరాజు కన్వీనర్ సిరిబాల రామా రావు, రంపుల యూత్ లీడర్ కంకిపాటి వీరన్న పడాల్ వనపల ఈశ్వరరావు పాల్గొన్నారు.

త్వరలో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ విజయధంకా మోగించడం ఖాయం

విశాలాంధ్ర - సీలేరు : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయ ధంకా మోగిస్తుందని మాజీ మంత్రి ఎం.మణి కుమారి అన్నారు. శనివారం గూడెం కొత్తవీధి మండలంలోని ధారకొండ పంచాయతీలో ఉమ్మడి విశాఖ టీడీపీ అధికార ప్రతినిధి కె.సుబ్బారావు అధ్యక్షతన బాబూ ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి పార్టీ నమ్ముకున్న కార్యకర్తలు పొత్తుల వల్ల ఎంతో నష్టపోయారు ఆమె తెలియజేస్తూ తెలుగుదేశం సీనియర్లకే కేటాయించే లాగా దారాలమ్మ తల్లి పార్టీ పెద్దలకు దీవించాలని చంద్రబాబు నాయుడు గారికి 2024లో ముఖ్య మంత్రి చేసుకోవాలని, పాడేరు నియోజకవర్గంలో యువతకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మనసు మార్చి పొత్తుల్లో భాగంగా బిజెపి వారు కోరుకున్నటువంటి పాడేరు టికెట్టును బిజెపి పార్టీ ఉపసంహరించుకొని తెలుగుదేశం పార్టీ ఇవ్వాలని ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన కోరారు. ఈ సందర్భంగా ముందుగా ధారాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధారకొండ పంచాయతీలో కాకనూరు, గుమ్మిరేవుల, కొంగపాకలు, దబ్బకోట, కుమ్మరాపల్లి గ్రామాల్లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.

పది పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు : ఎంఈఓ పద్మావతి

విశాలాంధ్ర - ఆనందపురం : ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసామని ఆనందపురం ఎంఈఓ పద్మావతి తెలిపారు. ఆనందపురంలో మొత్తంగా 5 సెంటర్లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి కాపీంగు జరక్కుండా ఉండేందుకు విద్యార్థులకు ఆయా కేంద్రాల్లో కేటాయించామని జిల్లా కేంద్రం నుంచి తీసుకొచ్చిన ప్రశ్న పత్రాలను పాఠ్యాంశాల వారీగా విడదీసి ఆనందపురం స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు మండలంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలు ఇవే ప్రభుత్వ పాఠశాలలు నాలుగు, ప్రైవేట్ పాఠశాల ఒకటి అందులో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆనందపురం సెంటర్ 240 మంది, బి సెంటర్ నందు 220 మంది, జడ్.పి.హెచ్.ఎస్ బోయపాలెం 200, జడ్పీహెచ్ఎస్ సొంట్య 212, నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పెద్దపాలెం 196 మంది విద్యార్థులు పరీక్ష హాజరవుతున్నారని తెలిపారు.

పొట్టి శ్రీరాములకు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర - ఎలమంచిలి రూరల్ : పొట్టి శ్రీరాములు సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరుతూ శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వింత పత్రం అందజేశారు. పొట్టి శ్రీరాములు 123 జయంతి సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు కు గుర్తుగా రాష్ట్ర రాజధానిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, గన్నవరం లో ఉన్న విజయవాడ విమా నాశ్రయానికి శ్రీ పొట్టి శ్రీరాములు విమానాశ్రయంగా నామకరణం చేయాలని,2026 మార్చి 16న పొట్టి శ్రీరాములు 125 జయంతి ని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని కోరుతూ ఎలమంచిలి తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

పకడ్బందీగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

విశాలాంధ్ర - పెదబయలు : ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అరకు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి , ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు శనివారం మండలంలో పర్యటించి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గసభ, గంపరాయి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. అధికారులు ఎక్కడ కూర్చోవాలో స్పష్టమైన ఆదేశాలు చేసారు. ఓటింగ్ యంత్రాలు ఏవిధంగా ఏర్పాటు చేయాలో సూచనలు చేసారు. ఓటరులు పోలింగ్ కేంద్రాలలోకి , ప్రవేశం ,బయటకు వెళ్లడానికి ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రాజా రామ్మోహన్ రెవెన్యూ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

టిడిపిలో చేరిన దాసరి రాజేష్

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని మంగవరం గ్రామానికి చెందిన దాసరి రాజేష్ తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత రాజేష్‌కు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, గొర్రెల రాజబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, మజ్జూరి నారాయణరావు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, గొల్లపల్లి నాగు, సఖిలేటి నాగేశ్వరరావు, కోనే కొండబాబు, వద్దాది వాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - అడ్డతీగల : నర్సీపట్నం - భద్రాచలం నేషనల్ హైవే రోడ్ల విస్తరణ పనులలో భాగంగా ఆదివారం గంగవరం,అడ్డతీగల, రాజవొమ్మంగి,వై.రామవరం మండలాలకు సంబంధించిన గ్రామాలకు ఉ.10.00 గం. నుండి మధ్యాహ్నం 02.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరంచ వలసిందిగా విద్యుత్ శాఖ ఇ.ఇ యం.డి.యూసఫ్ తెలిపారు.

సీఎం జగన్‌కు ధన్యవాదములు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షత న వై.సి.పి.ఎం. ఎల్. ఏ. అభ్యర్థులు జాబితా విడుదల చేసారు దీనిలో అల్లూరి సీతా రామ రాజు జిల్లా రంప చోడవరం నియోజకవర్గ ప్రస్తుతం ఎం ఎల్ ఏ. గా ఉన్న నాగులపల్లి ధనలక్ష్మి పేరును ప్రకటించిన వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి వైఎస్ఆర్సిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు,రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జై సి ఎస్ మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు,మండల.నాయకులు కాపారపు ఉమామహేశ్వరరావు, మామిడి బాలాజీ,సచివాలయ కన్వీనర్ లు మడకం కన్నారావు, జొన్నాడ నాగేశ్వరరావు, ముత్యాల జయరాజు,గృహసారదులు గణిత్రి రామకృష్ణ, మోడెమ్ నరేష్,కడుపు సాయి, మరియు రేఖపల్లి ఎస్ సి కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి శాఖ గ్రంధాలయంలో అమరజీవి శ్రీ పొట్టి రాములు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారిని బి సూర్యకళ తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్య కళ మాట్లాడుతూ శ్రీపొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరయోధుడు హరిజన ఉద్ధరణకు పాటుపడిన వ్యక్తి మాట తప్పడం కంటే ప్రాణం పోగొట్టుకోవడం మేలని ఆలోచన కలవారు శ్రీపొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలు అర్పించి అయినా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించాలనే పట్టుదలతో 1952 అక్టోబర్ 19న నిరసన ప్రారంభించి 58వ రోజు రాత్రి 11 గంటల 20 నిమిషాలకు ఆయన తుది శ్వాస విడిచారని గుర్తు చేశారు. దీంతో 1953 అక్టోబర్ 1న భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చదువరులు, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు సంబరాలు

విశాలాంధ్ర - సాగర్ నగర్ : జీఎంసీ 8వ వార్డు పరిధిలో వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి శనివారం మధ్యాహ్నం ఇడుపులపాయలో అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. అనంతరం భీమిలి నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా శ్రీ మొత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రకటించడంతో ఎనిమిదో వార్డులో వార్డ్ అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాన్ని మందు గుండు సామగ్రితో అంబరాన్ని తాకాయిఈ నేపథ్యంలో గుడ్ల పోల్ రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో మొత్తంశెట్టి శ్రీనివాసును గెలిపించుకుంటామని ఆయన అన్నారు.

వీఎంఆర్డీఏలో పొట్టి శ్రీరాములుకి నివాళి

విశాలాంధ్ర - విశాఖ : పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ సనపల చంద్రమౌళి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1951లో నెల్లూరు జిల్లాలో జన్మించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు చేపట్టిన అమరణ నిరాహార దీక్ష ఫలితమే తెలుగు భాషా ప్రయుక్త ప్రత్యేక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని అన్నారు. ఆయన్ని స్మరించుకోవడం ఎంతైనా ముదావహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ వి. రవీంద్ర, కార్యదర్శి డి. కీర్తి, సీఏఓ వై.హరి ప్రసాద్ గారు, ఎస్ఈ ఎం. బలరామరాజు, అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు నాటు తుపాకులు అప్పగించిన రైతులు

విశాలాంధ్ర - జీకే వీధి : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ల పిలుపు మేరకు గ్రామాలలో ఉన్న అనధికారిక నాటు తుపాకీలను తెచ్చి పోలీసు స్టేషన్ లో సరెండర్ చేయమని, దానికి ఎటువంటి చట్ట పరమనైన చర్యలు లేకుండా చేస్తామని చెప్పడంతో మండలంలోని రింతాడ పంచాయతీ, కొత్త బంద గ్రామా నికి చెందిన ముగ్గురు రైతులు తమ వద్ద నున్న నాటు తుపాకులను పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి సరెండర్ చేయడం జరిగింది. పోలీసుల పిలుపు మేరకు స్వచ్ఛందంగా వారి యొక్క నాటు తుపాకులను తెచ్చి సరెండర్ చేసినందుకు గాను వారికి ప్రోత్సాహకం కింద వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు నగదు బహుమతి ఇచ్చారు. మండలం లోనీ మిగిలిన గ్రామాల్లో ఉన్నవారు కూడా స్వచ్ఛందంగా తెచ్చి వారం రోజుల్లోపు ఇవ్వాలని కోరారు. ఒకవేళ ఇవ్వని పక్షంలో చట్ట పరమైన చర్యలకు శిక్ష అర్హులు అవుతారని, భారతీయ ఆయుధ చట్టం కింద 10 సంవత్సరముల జైలు శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు. దీనిలో వీధి యస్ఐ కే.అప్పల సూరి పాల్గొన్నారు.

మోగిన ఎన్నికల నగారా .....తక్షణం అమల్లోకి వచ్చిన కోడ్

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. తక్షణంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. పాయకరావుపేట నియోజకవర్గంకు సంబందించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలి నక్కపల్లిలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ గ్రామాల్లో కోడ్ సక్రమంగా అమలు జరిగేలా చూడాలన్నారు. అభ్యర్థుల సభలు, సమావేశాలు, ర్యాలీలపై దృష్టి సారించాలన్నారు. ఓటర్లను ప్రభావితం కలిగించే వాటిని తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా ఫెక్సీలు తొలగించుకునేటట్లు చూడాలన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో మొత్తం ఓటర్లు 2,48,528 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 1,22,353 మంది, 1,26,173 మంది మహిళలు, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు తెలిపారు. అలాగే దివ్యాంగులు 4,212 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 2,512మంది, మహిళలు 1700మంది ఉన్నట్లు తెలిపారు. 85 సంవత్సరాలు దాటిన 1661 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 582 మంది ఉండగా, 1079 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 172 గ్రామాల్లో 292 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన ర్యాంపులు, టాయిలెట్లు, విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ఆఖరు తేది ఏప్రిల్ 25 కాగా, 26న నామినేషన్లు పరిశీలిస్తారని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29వ తేదీ ఆఖరని తెలిపారు. మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందని, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కింపు జరుగుతుందని, ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీతో ముగుస్తుందని ఎన్నికల అధికారి కె.గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, సూర్యనారాయణ, జానకి, వెంకటరమణ, ఎంపిడీఓ వి.శ్రీనివాసరావు, కె.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జుత్తాడలో జ్ఞాన మందిరం నిర్మాణం

విశాలాంధ్ర - పెందుర్తి : మండలంలోని జుత్తాడ గ్రామంలోఅహం బ్రహ్మాస్మి మహేశ్వర జ్ఞాన మందిరం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భక్తి ప్రపత్తులతో జరిగింది. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అలుగోలు శంకర్ రావు ఈ నిర్మాణానికి సంకల్పించి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ధ్యానం మనస్సు యొక్క ఎడతెగని చంచలమైన, పనికిరాని తరంగాలను నిశ్శబ్దం చేస్తుందని, తద్వారా మంచి ఆరోగ్యానికి, గొప్ప మనశ్శాంతికి, జీవితంలో పరిపూర్ణ జ్ఞానానికి దారితీసే ఆత్మ యొక్క శక్తిని కాపాడుతుందని పేర్కొన్నారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ యొక్క పద్దెనిమిది మార్గదర్శక సూత్రాల నుండి నేర్చుకోవలసిన ముఖ్యమైన అంశాలలో పిరమిడ్ పవర్ ఒకటని వెల్లడించారు. ఈ ఉద్యమం పరిణామం వెనుక ఉన్న ప్రధాన కారణం సామాజిక, వ్యక్తిగత ఉద్ధరణను అందించడం ద్వారా మానవాళి అందరికీ ఆధ్యాత్మిక-శాస్త్రీయ జీవనశైలిని అందించడం ప్రధానమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, నారాయణరావు, లలిత, త్రిమూర్తి, జయలక్ష్మి, రమేష్, కామేశ్వరరావు, సతీష్, సౌజన్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు ఉద్యోగ ధర్మాన్ని సమస్యాత్మకం కాకుండా నిర్వహించాలి
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి

విశాలాంధ్ర - జి.మాడుగుల/చింతపల్లి : అంగన్వాడి కార్యకర్తలు గ్రామాలలో అందరితో సఖ్యతగా ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని సమస్యాత్మకం కాకుండా నిర్వర్తించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సూర్యలక్ష్మి అన్నారు. జి మాడుగుల మండలంలోని వంజరి పంచాయతీ లోని గొప్పుల పాలెం గ్రామ అంగన్వాడి కార్యకర్తను మార్చాలంటూ శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రాజెక్ట్ అధికారిని సూర్యలక్ష్మి శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. అంగన్వాడి కార్యకర్త పనితీరు బాగోలేదు అంటూ చిన్నారులను అంగన్వాడికి పంపించేందుకు గ్రామస్తులు నిరాకరిస్తున్న విషయాన్ని ఆమె గమనించారు. అంగన్వాడీ కార్యకర్త తీరును నిరసిస్తూ గడచిన కొన్ని నెలలుగా అంగన్వాడి సెంటర్ లో గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడి చిన్నారులు పౌష్టికాహార సరుకులు తీసుకోకపోవడం ఆమె గుర్తించారు. అంగన్వాడి సమస్యపై ప్రశ్నిస్తే తమపై కేసులు పెడుతున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తపరచడాన్ని ఆమె గ్రహించారు. పంచాయతీ వార్డు సభ్యుడు జగ్గం దొర భీమన్న ఆధ్వర్యంలో గ్రామస్తులంతా ఏకమై అంగన్వాడీ కార్యకర్తను తక్షణమే తొలగించి కొత్తవారిని నియమించాలని కోరడంతో ఇరుపక్షాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఆమె గ్రామస్తులతో సఖ్యతగా ఉండాలని అంగన్వాడి కార్యకర్తకు సూచించడంతో పాటు గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికై పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని, ఆలోచన చేసి తగు నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. గడచిన కొన్ని నెలలుగా పౌష్టికాహార సరుకులు తీసుకోని లబ్ధిదారులకు విచారణ అనంతరం సిడిపిఓ సువర్ణమ్మ, సూపర్వైజర్లు విజయలక్ష్మి, లక్ష్మి, మహిళా సంరక్షకురాలు తో కలసి ఆమె గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు, పౌష్టికాహార సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారి మూర్తి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు నగదు వసూళ్లు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకంలో భాగంగా ఉచితంగా అందిస్తున్న గ్యాస్ కనెక్షన్లకు రూ.2000 నుండి 1000 రూపాయలు నగదును పాడేరు గ్యాస్ గోడౌన్ అధికారులు అక్ర మంగా వసూలు చేస్తున్నారని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఆరోపించారు. పాడేరు ఐటీడీఏ గ్యాస్ గోడౌన్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయాల్సిన కొత్త కనెక్షన్లకు నగదు వసూలు చేస్తున్నారనే సమా చారంతో గోడౌన్ వద్దకు వెళ్లి లబ్ధిదారుల దగ్గర వివరాలు సేకరించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా లబ్ధిదారులకు ఉచితంగా గెస్ కనెక్షన్ పంపిణీ చేయవలసి ఉన్నప్పటికీ , పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిపిస్తున్న గ్యాస్ గోడౌన్ అధికారులు మాత్రం దీనికి భిన్నంగా ఒక్కొక్క లబ్ధిదారుల నుండి 2000 రూపాయలు నుండి 1000 రూపాయలు వరకు వసూలు చేయడం చాలా దారుణమని , పాడేరు ఇండియన్ గ్యాస్ గోడౌన్లో అక్రమాలకు అంతు లేకుండా పోతుందని, కూలి, నాలి చేసుకుంటూ బ్రతుకుతున్న అమాయక ఆదివాసుల దగ్గర నుండి కూడా వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఈ విధమైన అక్రమాలకు పాల్పడటం ఇంతకన్నా సిగ్గుమాలిన చర్య ఉండదన్నారు. గతంలో కూడా ఇదే గెస్ గోడౌన్లో అనేక అక్రమాలు జరిగిన వారికి వత్తాసు పడుకొంటూ వచ్చారు తప్ప. ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. ఉచిత గ్యాస్ కనెక్షన్లకు ఇవ్వటంలో అక్రమాలకు పాలు పడుతున్న అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వేములవలస ప్రజలులో స్థానిక నాయకులు మీద తీవ్ర అసంతృప్తి

విశాలాంధ్ర - ఆనందపురం : స్థానిక వేములవలస లో గత కొన్ని రోజులుగా మొదటి ఇళ్ల స్థలాల లిస్టులో అక్రమంగా 98 మందికి అనర్హులుకి అర్హత కల్పించి స్థానికులకు నిజమైన అర్హులకు అన్యాయం చేశారు మరియు దీనికి ప్రభుత్వ అధికారులు కూడా సహాయం చేస్తున్నారు. దీని మీద ప్రజలందరూ చాలాసార్లు స్థానిక నాయకులుకు ప్రభుత్వ అధికారులకు కూడా చెప్పడం జరిగింది. ఈ విషయంపైనే వాలంటరీలు కూడా స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు గారికి కలిసి చెప్పడం జరిగింది. అతను వెంటనే సమస్యను అర్థం చేసుకొని దాని సంబంధించిన చర్యను తీసుకోవాల్సిందిగా స్థానిక నాయకులను మరియు ఎమ్మార్వో గారికి చెప్పడం జరిగింది. కాని స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారి మాటను కూడా పక్కనపెట్టి వాళ్ళకి నచ్చిన విధంగా రెండవ ఇళ్ల స్థలాలు లిస్టు వాళ్లకి నచ్చిన వారికి ఇవ్వడానికి సన్న హాలు చేశారు. మరియు ప్రజల తరపున ఉన్న వాలంటరీలని స్థానిక నాయకులు వాళ్లని ఉద్యోగం నుండి తీసేస్తామని మరియు బెదిరించి ఫోన్ కాల్ చేసి వేధిస్తూ, విధులను నిర్వహించకుండా అడ్డు పడుతున్నారు. దీని మీద ప్రజలు తీవ్ర అసంతృప్తితో ప్రజాతీర్పు అనే మీటింగ్ పెట్టుకుని స్థానిక నాయకులు ఇంటికి వెళ్లి ప్రశ్నించడం జరిగింది. కాని స్థానిక నాయకులు వాళ్ళ యొక్క పనితీరు మాత్రం మార్చుకోలేదు. కావున స్థానిక ఎమ్మెల్యే మరియు పై అధికారులు కలుగజేసుకొని ఈ సమస్యకు పరిష్కారం ఇస్తారని వేములవలస గ్రామ ప్రజలు చూస్తున్నారు.

అరకు లోయ వైసీపీ ఎంపీ బరిలో తనుజరాణ

విశాలాంధ్ర - అరకులోయ : వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అరకు లోయ పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అరకులోయ నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కోడలు డాక్టర్ తనూజ రాణి కు టికెట్ కేటా యించడంతో శనివారం అరకు లోయలో వైసిపి నాయకులు కార్యకర్తలు సంబ రాలు జరుపుకున్నారు. హుకుంపేట మండలం అడ్డుమండ సర్పంచ్ శ్యాం సుందర్ కుమార్తె డాక్టర్ తనూజ రాణి రెండేళ్ల క్రితం అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కుమారుడు వివాహం చేసుకున్నారు. అప్పటినుండి ఆమె డాక్టర్ వృత్తిలో కొనసాగుతూనే రాజకీయాల వైపు ఆసక్తి కనపరిచారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ నియోజకవర్గం ఎమ్మెల్యేకు టికెట్ రాకపోవడంతో ఈదప్ప మా కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఎంపీ టికెట్ కేటాయించాలని ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి,వైవి సుబ్బారెడ్డి కి,విజయ్ సాయి రెడ్డికి అభ్యర్థించారు.దీంతో శనివారం శనివారం జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో అరకు నియోజకవర్గం నుండి డాక్టర్ తనుజ రాణి కి అవకాశం దక్కింది.దీంతో అరకులోయ మండల కేంద్రంలో వైసిపి శ్రేణులు భారీగా సంబరాలు జరుపుకున్నాయి. తనుజరానికి టికెట్ రావడంతో ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే అరకు లోయకు చేరుకొని సంబరాల్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగానే కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్ వరకు వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి అంబరాన్ని తాకే విధంగా సంబరాలు జరుపుకున్నాయి.జై జగన్ అంటూ నినాదాలతో పోరెత్తించడం కూడా జరిగింది.అనంతరం వైయస్సార్ విగ్రహానికి అరకులోయ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనుజరాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తన కుటుంబం పై నమ్మకంతో తన కుటుంబం చేసిన సేవలు గుర్తించి జగన్మోహన్ రెడ్డి తనకు అరకు ఎంపీ టికెట్ కేటాయించడం ఆనందంగా ఉందని అన్నారు. అరకు ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచి జగన్మోహన్ రెడ్డికి తొలి గిఫ్ట్ గా అందజేస్తానని ఆమె స్పష్టం చేశారు.ప్రజలు తనపై నమ్మకంతో గెలిపిస్తే వారి రుణం తీర్చుకోవడమే కాకుండా అభివృద్ధికి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎంపీ టికెట్ కేటాయించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పయనిస్తుందని మళ్లీ జగన్ మంత్రి అయితే భారతదేశం భారతదేశం లోని ఆంధ్ర ప్రదేశ్ అగ్రగామిగా రూపు దిద్దుకుంటుందని ఆయన అన్నారు. తనను గెలిపించిన విధంగానే తన కోడలను గెలిపించి పార్లమెంట్లో అడుగుపెట్టేలా చూడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు వేలం

విశాలాంధ్ర - హుకుంపేట : హుకుంపేట వారపు సంతలో పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు నిర్వహించిన ఆశీల పాటలో కాసులు గోవిందరావు అనే వ్యక్తి రూ.1.20 లక్షలుతో కైవసం చేసుకొన్నారని స్థానిక సర్పంచు వెంకట పుర్ణిమ పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సంత ఆశీల పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శనివారం వారపు సంతలో దూకాణాల వద్ద వ్యాపారుల వద్ద ఆశీలు వసూలు చేసి సంత పారిశుద్ధ్యంగా ఉంచేదు కు కృషి చేయాలని కోరారు. ఈపాట కు దర్మరాజు, కాసుల గోవింద్రావు, ఎం.నాగరాజులు పాల్గొని పోటీ పద్దారని చివరకు కాసుల గోవింద రావు అనే వ్యక్తి కైవసం చేసుకొన్నా రని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ అప్పలరాజు, సెక్రటరి సాగర్, వార్డు మెంబర్ వెంకట్ పాల్గొన్నారు.

అవంతి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - ఆనందపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు ప్రకటించిన అభ్యర్థుల ఎంపికలో భీమిలి నియోజక వర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి భీమిలి అసెంబ్లీ ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రకటించడంపై విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట జగన్ గజమాలతో స్వాగతం పలికారు, ఆనందపుర మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.